

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శుక్రవారం 20 ఫిబ్రవరి 2026 పేజీలు 8


# 2026 నాటికి ఎయిమ్స్ పనులు పూర్తి కావాలి

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**నిర్మాణ జాప్యంపై కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లపై సీరియస్**

**25% ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని డిమాండ్**



**బీబీనగర్, మేజర్ న్యూస్:**
బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రి సేవలు 2026 నాటికి సంపూర్ణంగా ప్రజలకు అందుబాటులోకి రావాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం ఎయిమ్స్ ప్రాంగణంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా ఆస్పత్రి భవన నిర్మాణాల్లో జరుగుతున్న జాప్యంపై ఎంపీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ఇప్పటికే భవన నిర్మాణాలు రెండు ఏళ్లు ఆలస్య మయ్యాయని, ఇంకా ఎంతకాలం సాగదీస్తారని కాంట్రాక్టర్లను, కన్సల్టెంట్లను ఎంపీ నిలదీశారు. నిర్ణీత క్యాలెండర్ ప్రకారం పనులు పూర్తి చేసి అప్పగిం చాలని స్పష్టం చేశారు. నిర్మాణ వేగాన్ని పెంచేందుకు అదనపు సిబ్బందిని నియమించాలని, రాత్రింబవళ్లు పనులు చేసి గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక రోగులఅవసరాలను దృష్టిలో ఉంచుకుని వైద్య సేవలు విస్తరించాలని ఆయన సూచించారు.ప్రస్తుతం ఉన్న రెండు డయాల సిస్ మిషన్లు సరిపోవని, తక్షణమే మరో 25 కొత్త డయాలసిస్ మిషన్లను అంద ుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆస్పత్రికి అవసరమైన వైద్య పరిక రాలు, మౌలిక వసతులపై సమగ్ర రిపోర్టు అందజేయాలని అధికారుల ను కోరారు. ఎయిమ్స్ ఉద్యోగ నియామకాలపై ఎంపీ చామల కీలక వ్యాఖ్యలు చేశారు. "ఎయిమ్స్‌లో జరిగే ఉద్యోగ నియామకాల్లో 25శాతం కోటాను ఖచ్చి తంగా స్థానికులకే కేటాయించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు రాజీ పడేది లేదని స్పష్టం చేశారు.

# ధర్వేశిపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**నల్గొండకు వెళ్తున్న కలెక్టర్ బి.చంద్రశేఖర్ స్పందించి క్షతగాత్రుని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలింపు**





**కనగల్, మేజర్ న్యూస్:** మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్ద గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నల్గొండ జిల్లా కనగల్ మండలం కనగల్ క్రాస్ రోడ్డు చెందిన ఏటెలి పరిసరాం (35) రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ కొండమల్లేపల్లి నిర్వహించిన బత్తాయి రైతుల సమా వేశంలో పాల్గొని నల్లగొండకు తిరుగు ప్రయాణమైన కలెక్టర్ ధర్వేశిపురం వద్ద కు రాగానే అప్పుడే జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గమనించి పరశురాం రక్తపు మడుగులో పడి ఉండగా గమనించి తన వాహనాన్ని ఆపి తక్షణమే అంబులెన్స్ కు , కనగల్ పోలీసులకు సమాచారం అందజేశారు. 108 అంబులెన్స్ లో నల్లగొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉంటే అక్కడే ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా వాహనాలను దగ్గరుండి క్లియర్ చేయించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రుని దగ్గరుండి అంబులెన్స్లో ఆసుపత్రికి పంపిం చిన జిల్లా కలెక్టర్ మానవత్వాన్ని ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేశారు. అంబులెన్స్ లో తరలిస్తున్న పరుశరాము మార్గమధ్యలో మృతి చెందినట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. రోడ్డు ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరా లు తెలియాల్సి ఉందని కనగల్ ఎస్సై రాజీవ్ రెడ్డి వివరించారు. పరశురాముకు ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు.

# నల్లగొండ జిల్లాకు నూతనంగా స్నిఫర్, ట్రాకర్ శునకాలు

## జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః**
నల్లగొండ జిల్లా పోలీసు విభాగానికి భద్రతాపరంగా మరింత బలాన్నిచ్చేవిధంగా రెండు ఎక్స్ప్లోసివ్ గుర్తించే స్నిఫర్ (బిట్టు, చింటూ) శునకాలు ఒక ట్రాకర్ (సోను) శునకం నూతనంగా చేరినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలి పారు. ఈ శునకాలు హైదరాబాద్ సమీపంలోని పోలీస్ డాగ్ ట్రైనింగ్ సెంటర్, (ఐఐటీఏ) మోహినాబాద్‌లో ఎనిమిది నెలలపాటు ప్రత్యేక కఠిన శిక్షణను పూర్తి చేసుకున్నాయని వెల్లడించారు. శిక్షణసమయంలోఎక్స్ప్లోసివ్ పదార్థాల గుర్తిం పు, అనుమానాస్పద వస్తువులతనిఖీ, నేరస్థుల అడుగుజాడల గుర్తింపు, గందరగోళ పరిస్థితుల్లో విధి నిర్వహణ వంటి అంశాలలో శునకాలకు ప్రావీణ్యం ఉందన్నారు.శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం డాగ్ హాండ్లర్లు కానిస్టేబుళ్లు ఫకృద్దీన్, సతీష్,దుర్గాప్రసాద్‌లు జిల్లా ఎస్పీని కలిసి శిక్షణ విధానం, శునకాల సామర్థ్యాలు, ఫీల్డ్‌లోఅవి పనిచేసే తీరుతదితర వివ రాలను సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో జరిగే దొంగతనాల, మర్డర్ కేసుల విచారణలో ట్రాకర్ శునకం కీలక పాత్ర పోషిస్తుందని తెలి పారు. సంఘటన స్థలంలో నేరస్థుల అడుగుజాడలను పసి గట్టి,పోలీసులకు దర్యాప్తులోదిశానిర్దేశం చేయడంలో ట్రాకర్ శునకం సమర్థవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇప్ప టి వరకు జిల్లాల్లో ఇలాంటి శునకాలు అనేక క్లిష్టమైన కేసుల చేదనలో కీలక ఆధారాలనుఅందించాయని ఆయనఅన్నారు. అలాగే,స్నిఫర్ శునకాలు ముఖ్యంగా విఐపి.ల పర్యటనలు, భారీ ప్రజాసభలు, ఉత్సవాలు, జాతరలు, ప్రభుత్వ కార్యక్ర మాలు,ఎన్నికల సమయంలో ముందస్తుగా తనిఖీలు నిర్వ హించడంలో అత్యంత కీలకంగా వ్యవ హరిస్తాయని తెలి



పారు. అనుమానాస్పద బ్యాగులు, వాహనాలు, భవనాలు , ప్రాంగణాలలో ఎక్స్ప్లోసివ్ పదార్థాలగుర్తింపులో ఇవి ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉన్నాయని వివరించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముం దస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఈశునకాల సేవలను సమర్థవం తంగా వినియోగించనున్నట్లు ఎస్పీ స్పష్టం చేశారు.ప్రజల ప్రాణాలు,ఆస్తుల రక్షణే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నం, సీసీటీవీ నిఘా వ్యవస్థలతో పాటు శునకదళం వంటి ప్రత్యేక విభాగాలను సమన్వయం తో ఉపయో గించుకుంటూ శాంతి భద్రతలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.నూతనంగా చేరిన ఈ శు నకాలతో నల్లగొండ జిల్లా పోలీసు విభాగం మరింత అప్రమ ుత్తంగా, సమర్థవంతంగా సేవలు అందించేం దుకు సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ప్రజ లు కూడా పోలీసులకు సహకరించి అనుమానాస్పద విషయాలను వెంటనే సమీప పోలీసు అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సీఐ రాము,అడ్మిన్ ఆర్.ఐ సంతోష్, ఆర్ఎస్ ఐలు సాయిరాం, సంతోష్, శ్రావణి, అశోక్,హెడ్ కానిస్టేబుల్ కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయడం పూర్తిగా చట్ట విరుద్ధం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్

**నల్లగొండ బ్యూరో, మేజర్ న్యూస్ః**
గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయడం పూర్తిగా చట్ట విరుద్ధ మని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన శిక్షలు విధించ బడతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ హెచ్చరించారు.గురువారం పిసి అండ్ పిఎన్‌డిటి చట్టం-1994 , నియమాలు-1996 అమలు జిల్లా సలహా కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఛాంబరులో నిర్వహించారు. నల్గొండ జిల్లాలో ఆడపిల్లల జననాల సంఖ్య తగ్గుదల వలన లింగ నిర్ధారణ,లింగ వివక్షను అరికట్టే పిసి అండ్ పిఎన్‌డిటి చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తామని చెప్పారు. జిల్లా లో అల్ట్రాసౌండ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు పి సి పి ఎన్ డిటి చట్ట నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, అవసర మైన రిజిస్ట్రేషన్ పత్రాలు, రికార్డులు సక్రమంగా నిర్వ హించాలని సూచించారు. ఎటువంటి లోపాలు గుర్తిం చినా సదరు కేంద్రాలను , సస్పెండ్ లేదా రద్దు వంటి చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు.జిల్లాలో కొత్తగా దరఖాస్తు చేసిన అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాల ఫైళ్లను సమీక్షించి, చట్టబద్ధ అర్హతలు ఉన్న కేంద్రాలకు మాత్రమే ఆమోదం ఇవ్వాలని కమిటీ నిర్ణయిం చింది. అలాగే గడువు ముగిసిన కేంద్రాల పునరుద్ధరణ దరఖా స్తులను కూడా సమగ్రంగా పరిశీలించి, నిబంధనలు పాటించిన వాటికే అనుమతులు ఇవ్వాలని సూచించారు.గర్భ




నిరోధక మాత్రలు డాక్టర్ ప్రిపెషన్ లేకుండా మెడికల్ షాప్ లు విక్ర యిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చట్టం పై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆడపిల్లలసంరక్షణలో సమాజం భాగస్వామ్యం కావాలని ఆడపిల్లల జననాల సంఖ్య తగ్గడం ఆందోళన కరమని, దీనిపై సమాజంలో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టా లని నిర్ణయిం చారు. ఆడపిల్లే కుటుంబానికి ఆనందం సమా జానికి భవిష్యత్ అనే సందేశంతో అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలని అధికారులకు సూచించారు.జిల్లాలో లింగ సమా నత్వం, మహిళా సాధికారతకు అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి పిలుపునిచ్చారు.సమావేశం లో సభ్యులు పలు సూచనలు అంది స్తు జిల్లాలో పిసిఅండ్ పిఎన్‌డిటి చట్టం అమలును మరింత బలోపేతం చేయాలని తీర్మానించారు.ఈ సమావేశానికి జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ప్రభుత్వ గైకనాలజిస్ట్ కట్టాజ్యోతి, నల్గొండ వైద్య నిపుణులు డాక్టర్ సుచరిత, గైనకాలజీస్ట్ దీప , డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కృష్ణ కుమారి, ఎన్జీవో గీత హాజరయ్యారు.

# ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం: పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో వారి ముఖ్య అనుచరుడు ధర్మకు ఒక లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సన్న బియ్యం ఇందిరమ్మ ఇండ్లు, 500 కె గ్యాస్, ఉచిత విద్యుత్, మహిళలకు ఫ్రీబస్, లాంటి బ్రహ్మాండమైన సంక్షేమ పథకాలను అందించి ప్రజల మన్ననలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొందారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి వెలకట్టలేనిదని అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన సూర్యాపేట ప్రజలకు ప్రత్యేక అభినంద నలు తెలియజేశారు.48 వార్డులలో 31 వార్డుల్లో కాంగ్రెస్ అద్భుతమైన విజ యాన్నిఅందుకుందని అన్నారు. నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నలగొండ ఎంపీ కుందూర్ రఘువీర్ రెడ్డి, నాయక త్వంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు గుడి పాటి నరసయ్య అందరూ కలిసి పార్టీని ముందుకు తీసుకెళ్లడం అభినందనీ యమని అన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఎన్ని ఎత్తులు వేసిన కేవలం బిఆర్ఎస్ 11 సీట్ల లను మాత్రమే గెలుచుకుందని అన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో జగదీష్ రెడ్డి నాయ కత్వంలో 48 వార్డులలో కేవలం 24 వార్డులు గెలిచిందని గుర్తు చేశారు. మేము ఏదైనా తప్పు ఒప్పులు చేస్తే సూచించండి అంతేకానీ కాంగ్రెస్ పని అయిపోయింది, రేవంత్ రెడ్డి పని అయిపోయింది అనే మాటలు



మానుకోవాలని అన్నారు. త్వరలో మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పదవులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే ఒక కుటుం బం అని కార్యకర్తలను కాపాడడం కోసం ఎంత దూరమైనా వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, అధికార ప్రతినిధి ధరావత్ వెంకన్న నాయక్, ముదిరెడ్డి రమణారెడ్డి, కౌన్సిలర్స్ భైరబోయిన శ్రీనివాస్, పిల్లల భవాని రమేష్, నామ అరుణ ప్రవీణ్, జ్యోతి కరుణాకర్, గుణగంటి హేమ వంశీ, నాయకులు తండూ శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్, నిమ్మల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



**బొమ్మలరామారం,మేజర్ న్యూస్ :** ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి ఉత్సవం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి ఉత్సవ సమితి అధ్యక్షులు ముక్కెర్ల గణేష్ మాట్లాడుతూ చత్రపతి మహారాజు గెరిల్లా యుద్ధంనుంచి సామ్రాజ్యం నుంచి మరాఠా సామ్రాజ్యానికి భారతదేశంలోని కొన్ని ప్రాంతాలకు యుద్ధం చేసి హైందవ సామ్రాజ్యాన్ని స్థాపించడం జరిగిందన్నారు. చత్రపతి శివాజీ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారు చేసిన సామ్రాజ్య సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలోబిజెపి నాయకులు ఎల్లబోయిన రవిశంకర్, రంగరామ గౌడ్, వేముల నరేష్, భీమ్ రాజు, ఎల్లబోయిన భాస్కర్, బొమ్మ పాండు, సి ఎచ్.గణేష్ పి .వినయ్ సాయి బాబా శ్రీకాంత్,గూదే బాలనర్సింహా, దంతపల్లి వంశీ రెడ్డి, పండుగ రాజు ముది రాజ్, బండి రాజు గౌడ్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శివాజీ జయంతి వేడుకల్లో దేశభక్తి జ్వాలలు

**ఆలేరు, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని స్థానిక రైల్వే గేట్ వద్ద ఉన్న శివాజీ మహారాజ్ విగ్రహ ప్రాంగణంలో వారి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు.కార్యక్రమ నిర్వాహకులు అయిలి సందీప్ గౌడ్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ 1630 ఫిబ్రవరి 19న మహారాష్ట్రలోని పూణే జిల్లా జున్నేరు సమీపంలోని శివనేని కోటలో షాహాజీ,జిజియాబాయి దంపతులకు జన్మించినట్లు తెలిపారు.తల్లి జిజి యాబాయి ఆయనకు మొదటి గురువుగా నిలిచి ధైర్యం,ధర్మం,మహిళల పట్ల గౌరవం,స్వదేశభక్తివంటి విలువలనుబోధించిందన్నారు.తండ్రి షాహాజీ వద్ద నుండి యుద్ధ విద్యలు,రాజనీతి నైపుణ్యాలు,యుద్ధ తంత్రాలు నేర్చుకున్న శివాజీ చిన్న వయసులోనే కత్తి పట్టి అనేక యుద్ధాల్లో విజయాలు సాధించారని వివరించారు.హిందూ సంస్కృతి పరిరక్షణలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.యువత శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో నడిచి దేశభక్తి,ధైర్యసాహసాలు,నిబద్ధతను అలవరచుకోవా లని పిలుపునిచ్చారు.ప్రతి ఇంటిలో శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకుని ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్ర



మంలో ఆలేరు మున్సిపాలిటీ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్,ఉపాధ్యక్షుడు అంగడి ఆంజనేయులు,ఐదవ వార్డు కౌన్సిలర్ పాశికంటి సంపత్,ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ బొట్ల సంపత్,పదవ వార్డు కౌన్సిలర్,పన్నెండవ వార్డు కౌన్సిలర్ జెట్టా సిద్ధులు,మూడవ వార్డు కౌన్సిలర్ యాట శివ,పోటీ కౌన్సిలర్ చిలుగురి శాంతి రెడ్డి,భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు నంద గంగేశ్,అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్,కళ్లెం రాజు,సుంకరి సృజన్ కుమార్,నరేందర్ రాజు,వినయ్,అనిల్ సాయికృష్ణ,వీనిత్ పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య సంఘ భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల, నెమ్మాని, తిరుమలగిరి, తొండ్లాయి, గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న మహిళా సమైక్య సంఘం భవనాల నిర్మాణ పనులకు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మహిళా సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మహిళ సంఘాలకు సొంత భవనాలు నిర్మించడం ద్వారా వారి కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎల్.వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఉమేష్ కుమార్, తొండ్లాయి సర్పంచ్ చింత ప్రత్యూష, (మాజీ) సర్పంచ్ బింగి కొండయ్య సట్టుసత్తయ్య, చిన్నతమ్ముల గూడెం సర్పంచ్ మహేష్, బ్రాహ్మణ వెల్లంల సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య,పుల్లెంల అచ్చాలు గౌడ్, పాశం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, సమద్, మాదాసు నరసింహ, బకరం జనార్ధన్, మట్టి పెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు అండగా భీమ్ ఆర్మీ



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** గురుకుల పాఠశాల విద్యార్థులకు భీమ్ ఆర్మీ అండగా ఉంటున్నదని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యులు రాచకొండ వెంకటేష్ అన్నారు. నల్లగొండ గంద వారి గూడెం ఎస్ఎల్బి సి. సి, ఓ,ఈ, గురుకుల పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు. చాద సాహిత్య 85 శాతం, సంగి 84 శాతం, పేరం బుదురు కుసుమ 79 శాతం, హిందూ 77శాతం, జెఈఈ మెన్స్‌లో సత్తా చాటారు. బీమా ఆర్మీ ఆధ్వర్యంలో విద్యా ర్థులను ఘనంగా సన్మానించారు. భీమ్ ఆర్మీ అధ్య క్షుడు వడ్డేపల్లి నాగరాజు మాట్లాడుతూ..తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యులు. చారు కొండ వెంక టేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో పేద వర్గాలకు చెందినటువంటి పిల్లలు మట్టిలో ఆణి ము త్యాలను వెలికి తీసి నాణ్యమైన విద్యను అందించడం, భవిష్యత్తులో అంబేద్కర్ కలలు కన్న రా జ్యాం గాన్ని నిర్మించడంలో బీమార్మి పనిచేస్తుందని అన్నారు.పాఠశాల ప్రిన్సిపల్ లలితా కుమారి మాట్లాడుతూ. విద్యార్థులకోసం నిరంతరం కష్టపడుతూ ఈ ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనది చదువు ఒకటే అని, విద్యార్థులకు తెలియ జేస్తూ, హాస్టల్లో ఉన్న విద్యార్థులను సొంత పిల్లలుగా చూసుకుంటున్నానని భవిష్యత్తులో ఉత్తమ విద్యార్థులుగా ప్రధాన లక్ష్యమన్నారు.కార్య క్రమంలో పాఠశాల సిబ్బంది నర్సిరెడ్డి, నీరజ, సైదులు, కృష్ణా,నవీన్ పాల్గొన్నారు.

## ఘనంగా ద్వజారోహణము



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** స్వస్తిశ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ పాడ్యమి బుధవారము ఫిబ్రవరి 18 నుండి ఫాల్గుణ శుద్ధ ద్వాదశి శనివారం ఫిబ్రవరి 28 వరకు శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవ అత్యంత వైభవంగా నిర్వహించబడుచున్నవి. బ్రహ్మోత్సవములలో భాగంగా భాగంగా గురువారం ఉదయము అగ్ని ప్రతిష్ట, ద్వజారోహణము కార్యక్రమంలోశ్రీ పాంచరాత్రాగమ శాస్త్రానుసారంగా ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, యజ్ఞాచార్యులు వేద పండితులు, అర్చక బృందం, పారాయనీకులు ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించినారు. వేడుకలలో కార్యనిర్వాహణాధికారి జె. భవాని శంకర్, ఆలయ అనువంశిక ధర్మకర్త భి. నరసింహమూర్తి, జిల్లా కలెక్టర్ హను మంతరావు, ఉప కార్యనిర్వాహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధి కారులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన



**మాడ్గులపల్లి,మేజర్ న్యూస్ :** భారతదేశంలో మరాఠా సామ్రాజ్య న్ని నెలకొల్పి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మరాఠావీరుడుగా పేరు గాంచిన భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతిశివాజీ, మహారాజ్ జయంతి సందర్భంగా మాడ్గులపల్లి మండలం ఇస్కబావిగూడెంగ్రామంలోగురువారం చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహనిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామం పురప్రముఖులు,చత్రపతి శివాజీ యూత్,సభ్యులు, మొల్లాల.కృష్ణా రెడ్డి,జెరిపోతుల.రాములు గౌడ్, తంగేళ్ల.సంజీవరెడ్డి ,మంచి కంటి. నాగిరెడ్డి,సమిరెడ్డి,మంగారెడ్డి,మొల్లాల.నవీన్ రెడ్డి, మొల్లాల. భాస్కర్ రెడ్డి,మొల్లాలసైదిరెడ్డి,పుట్ట.నవీన్, శేషగాని.లింగాస్వామి, మంచికంటి సాయి, మంచికంటిశ్రీనివాస్ రెడ్డి, పోతురాజు.సురేష్, కర్ర.శ్రీకాంత్ రెడ్డి, వల్లపురెడ్డి విజయ్ రెడ్డి, వల్లపురెడ్డి శరత్ రెడ్డి,పుట్ట.ప్రశాంత్, పుట్ట.సురేష్ గుణగంటి గోపి, మంచి కంటి మణికుమార్, మంచికంటి పద్మారెడ్డి, తెనాలి గోపాల్ రెడ్డి, మొల్లాల సతీష్ రెడ్డి, తదిత రులు పాల్గొన్నారు.

# ప్రేమించిన యువతిపైసుత్తితో దాడి..యువతి పరిస్థితి విషమం

## ప్రేమోన్మాదికి దేహ శుద్ధి చేసిన స్థానికులు
## ఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ



**సూర్యాపేట, మేజర్ న్యూస్:** ప్రేమించిన యువతి దూరం పెడుతుందని ఓ ప్రేమోన్మాది ఆమె తలపై సుత్తితో దాడి చేసిన ఘటన గురువారం జిల్లా కేంద్రంలో వెలుగు చూసింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్నేహ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న నిందితుడు మహేష్, యువతి స్పందన ను రూ ఎనిమిది లక్షలు పెట్టి అడ్వకేట్ విద్యను చెప్పించాడు. చదివిస్తే తనను దూరం పెడుతుందని ఈ ఘాతకానికి పాల్పడ్డాడని తను ప్రేమించిన యువతి తనను దూరం పెడుతోందన్న కక్షతో ఆమె నివసిస్తున్న ఇంట్లోకి ఆకస్మాత్తుగా చొరబడి వెంట తెచ్చుకున్న సుత్తితో ఆమె తలపై బలంగా బాదినట్లు తెలిపారు. ఈ ఊహించని దాడితో యువతి రక్తం మడుగులో కుప్పకూలిపోయింది. యువతి అరుపులు విన్న చుట్టుపక్కల వాళ్ళు అక్కడికి చేరుకొని దాడి చేసి పారిపోవడానికి ప్రయత్నిస్తున్న నిందితుడుని స్థానికులు చాకచక్యంగా పట్టుకున్నారు. వెంటనే స్థానికులు నిందితుడిని విద్యుత్ స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించి నిందితున్ని పోలీసులకు అప్పగించారు. తీవ్రంగా గాయపడిన యువతిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. యువతి తలకు బలమైన గాయం కావడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆ యువతి ప్రాణాలతో పోరాడుతోంది. విషయం తెలుసుకున్న డీఎస్పీ ప్రసన్న కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.

## మున్సిపల్ చైర్మన్ కు సన్మానం



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా పందిరి గీత రమేష్ ఎన్నికైన సందర్భంగా గురువారం మొదటిసారి కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం. ఈ సందర్భంగా ఆయన శాలువా కప్పి సన్మానించిన అనంతరం చిట్యాల పట్టణ ప్రజలకు పారదర్శక పాలన అందించాలని, పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆమెకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద కాపర్తి ఉపసర్పంచ్ ఓర్సు సైదులు వార్డు సభ్యులు ఏర్పుల యాదయ్య సాగర్ల నాగరాజు బైరవని బిక్షం బస్సు మల్లేష్ తదితరులు ఉన్నారు.

## కనుల పండువగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండలంలోని రహీంఖాన్ గూడలో శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి స్వామి వార్ల కల్యాణోత్సవం కనులపండువగా నిర్వ హించారు.రంగు రంగుల పూలతో చూడ చక్కగా అలంకరించిన ముత్యాల పందిరిలో వేద పండితులు శ్రీనివాస శర్మ,అరుణ్ శర్మ మంత్రోచ్ఛారణాల తో శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ తంతు జరిపారు.అనంతరం దేవతా మూర్తులను రథం పై ప్రతిష్ఠించి డప్పు వాయిద్యాల నడుమ గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పంజాల విజయ్ కుమార్ గౌడ్, సర్పంచ్ నవ్య శ్రుతి అరవింద్, ధర్మ కర్త అంది రాజేందర్, ఉప సర్పంచ్ మంచాల ప్రభాకర్, మాజీ సర్పంచులు రవికుమార్, సత్యనారాయణ, శ్యామల సత్తిరెడ్డి, యాదగిరి , ఉత్సవ కమిటీ సభ్యులు రాంరెడ్డి, వెంకటేష్, సత్యనారాయణ, సత్తి రెడ్డి, నరహరి, బాలరాజ్, కుమార్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం లప్పా నాయక్ తండ గ్రామంలో గురువారం రోజు పశు సంవర్థక శాఖ, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ నల్లగొండ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పశు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ధీరావత్ గాశీ రామ్ నాయక్, ఉప సర్పంచ్ ధీరావత్ లక్ష్మీ బిచ్చా నాయక్, ప్రారంభించారు. ఈ శిబిరంలో ఎదకురాని, చూలు నిలువని, గర్భకోశ సంబంధ వ్యాధులు కలిగిన పశువులను డాక్టర్ ప్రగతి, డాక్టర్ భాస్కర్, డాక్టర్ శివరామకృష్ణ, పరీక్షించి వాటికి తగిన నివారణ చర్యలను, మందులను ఉచితంగా ఇవ్వడం అయినది. దూడలకు నట్టల నివారణ మందులు వైర్ బ్యాక్, నాచురల్, ఇంటాస్, మ్యాన్ కైండ్ కంపెనీల వీరు రైతులకు మినరల్, మిక్చర్ లిక్విడ్లను రైతులకు ఉచితముగా సరఫరా చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన, పశుగ్రాసాల సాగు గూర్చి రైతులకు వైద్యులు అవగాహన ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో దీరావత్ మంగు నాయక్, ధీరావత్ టార్చుటానియా నాయక్, రమేష్ మౌనిక, విజయ రాజు, గ్రామ రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్‌కు సన్మానం



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్ :** స్థానిక మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు, ఐదో వార్డ్ కౌన్సిలర్ ఎరగాని సుష్మ మురళిలను మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నంసింహారావు ఆధ్వర్యంలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో గూడెపు నాగలింగం,ఆవుల నరేందర్, గూడెపు నవీన్, యరగాని నాగరాజు యరగాని సతీష్,చీమట కొండలు, తిపిరిశెట్టి హరీష్ కుమార్, గందు వెంకట్, సిపిఐ జిల్లా నాయకులు గంధసిరి గురవయ్య పాల్గొన్నారు.

## దాతల సహకారం అభినందనీయం



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం టాయిలెట్స్ కట్టించడానికి సహకరించిన దాతలకు అభినందనీయమని ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం రాజీవ్ నగర్ లో ప్రభుత్వ పాఠశాలలో మేడిగా ఈశ్వర్ కుమార్, శైలజ దాతల సహకారంతో కట్టించిన నూతన టాయిలెట్స్ వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. మూడు లక్షల రూపాయల వ్యాయంతో ఈ టాయిలెట్స్ పిల్లలకు కట్టించడం ఎంతో అభినందనీయమని అన్నారు.త్రి శక్తి వనిత గ్రూప్ చైర్మన్ పసుపర్తి జ్యోతి, కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఈ టాయిలెట్స్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో అన్ని విధాల అభివృద్ధి చెందాయని అన్నారు. అంతేకాకుండా దాతలు ముందుకు వచ్చి తమ దాతృత్వం చాటుతూ పాఠశాలలు, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాల, తల్లిదండ్రులు, దాతలు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, రవిబాబు, గుండా రమేష్, రాచకొండ శ్రీనివాస్, తేలుకుంట్ల వెంకన్న, రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు, త్రి శక్తి వనిత గ్రూప్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**నిడమనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఎర్రబెల్లి గ్రామంలో గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎర్రబెల్లి గ్రామం లో ఉపాధి హామీ పథకంలో భాగంగా 20. లక్షల రూ. రోడ్డు పథకానికి స్థానిక నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా చైర్మన్ అంకతి సత్యం మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి ఆదేశానుసారం ఎర్రబెల్లి నుండి జూలకంటివారి గూడెం వరకు సీ సీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఐతగోని మధు గౌడ్, మాజీ ఎంపిటిసి మన్నెం వెంకన్న, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## బ్రైట్ ఫ్యూచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా కేంద్రం ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ చౌరస్తా సమీపంలో బ్రైట్ ఫ్యూచర్ ఫౌండేషన్, ఛత్రపతి శివాజీ సూర్యపేట సైన్యం ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరాన్ని ఏర్పా టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బ్రైట్ ఫ్యూచర్ ఫౌండేషన్ ఫౌండర్ శివకుమార్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని అన్నారు. రక్తం ఇవ్వడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. రక్తదానం మహాదానమని అన్నారు. ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తాన్ని ఇవ్వడం వలన ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి రక్తం ఇస్తే మరి ఒక్కరికి ప్రాణదానం చేసిన వాళ్ళం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రైట్ ఫ్యూచర్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ దేవేందర్ గౌడ్, కెక్కిరేణి సత్యనారాయణ, కెక్కిరేణి నాగయ్య, ఎల్గూరి రాంబాబు, ఉపేందర్, నర్సింగ్ నాగరాజు, నరి, వేణు, అనుదీప్, ఉపేందర్, ప్రేమ్, ఎజస్, నిధి పాల్గొన్నారు.

# తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**చిట్యాల, మేజర్ న్యూస్:** ఫిబ్రవరి 21,22 తేదీలలో హైదరాబాద్ లో నిర్వహిస్తున్న తెలంగాణ సాహితి దశాబ్ది సాహిత్య ఉత్సవాల పోస్టర్ ను గురు వారం చిట్యాల మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహిత్య ఉత్సవాలలో కవిత్వం, కథ,నవల, విమర్శలపై విశ్లేషణ, మహిళ యువ సాహిత్యం పై చర్చలు, పుస్తకావిష్కరణలు-కవి సమ్మేళనాలు, ఫోటో ఎగ్జిబిషన్-పుస్తక ప్రదర్శనలు, పాటలు, నాటక ప్రదర్శనలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రభుత్వ,ప్రైవేటు కళాశాలల డిగ్రీ ,పీజీ విద్యార్థులకు డ్రగ్స్ రహిత సమాజం సుస్థిర భవిష్యత్తు అనే అంశంపై వ్యాసరచన పోటీలు జిల్లా స్థాయిలో నిర్వహించామని విజేతలకు ప్రథమ, ద్వితీయ తృతీయ రెండు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వబడతాయని, ఈ ఉత్సవాలను నల్లగొండ జిల్లాలోని సీనియర్ కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో చిట్యాల ప్రమోద సాహితీ ప్రధాన కార్యదర్శి తాడూరి చంద్రం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య, బాదం బిక్షపతి, కరుణాకర్,వెంకటేశ్వర్లు, జాన్ వరలక్ష్మి,సరిత పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన కార్యక్రమం



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:**నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల గ్రామ పంచాయతీలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బుర్రి శీను, డీలర్లు కంపెనీ ఏఎం కంపసాటి ఉపేందర్, కంపెనీ ప్రతినిధులు ఇన్సెక్టీ సైడ్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారిచే పురుగు మందులు వాడే విషయంలో తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు ఉపేందర్ రైతులకు పురుగుమందులు వాడే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి స్పష్టంగా వివరించారు ఇందులో భాగ్య స్వాములైన రైతులు 60 నుంచి 70 మంది వాడే విధానం గురించి తెలుసుకొని ఆనందం వ్యక్తపరిచారు స్టీవార్డ్ షిప్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎం కంపసాటి ఉపేందర్ మాట్లాడుతూ పురుగు మందులు పొలంలో స్ప్రే చేయు విధానం గురించి, తీసుకోవలసిన జాగ్ర త్తలు,మందు స్ప్రే చేయునప్పుడు ధరించవ లసిన వస్తువులు,మందు కలిపేవిధానం, మందు స్ప్రేచేయనప్పుడు చేయవలసిన,చేయకూడని పనుల గురించి రైతులకు అవ గాహన కల్పించారు. కార్యక్రమంలో కం పెనీ ప్రతినిధులు రైతులు పాల్గొ న్నారు. పురుగు మందులు వాడే వి ధానం గురించి అవగాహన కల్పించినందుకు పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండల కేంద్రంతోపాటు మాల్ వెంకటేశ్వర్ నగర్ లో చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో గోడకండ్ల గ్రామ సర్పంచ్ కాశగోని .వెంకటయ్య,విశ్వహిందూ పరిషత్ ప్రకండ అధ్యక్షులు సందపట్ల.రాజేశ్ సాగర్, కనిగిరి గోవర్ధన్ ,పోలగోని బాలరాజ్ ,లక్ష్మణ్ సాగర్, గోవిందరాజు,మాదారం శ్రీరాములు,గొట్టె పర్వతాలు,పల్లపుశీను ,జంగయ్య గౌడ్ ,ఇడుకుల. భరత్ ,రాము సాగర్ ,పోలేపల్లి నరేష్ ,వినీత్ ,క్రాంతి , అశోక్ , శివాజీ మెమోరియల్ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో శ్రీ రామ్ యువసేన ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రా మంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని ప్రతిష్టిం చి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం యువసేన సభ్యులు శివాజీ మహారాజ్జీవిత విశేషాలను, ఆయన దేశభక్తి, పరాక్రమం, ధైర్యసాహసాలను వివరించారు. దేశ స్వాభిమానం కోసం ఆయన చేసిన త్యాగాలు నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న, పాలకవర్గ సభ్యులు, శ్రీరామ్ యువసేన నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** నేరేడుచర్ల హిందూ వాహిని ఆధ్వర్యంలో గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...మొగలుల సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి హిందూ సామ్రాజ్యాన్ని గెలిపించిన మరాఠా వీర యోధుడని కొనియాడారు. చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ప్రభుత్వమే ఆదికారికం గా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో కాల్వ సైదులు,సరికొప్పుల నాగేశ్వరరావు,దేవిరెడ్డి నాగిరెడ్డి,బొరిగొర్ల సాయి, కొణతం నాగిరెడ్డి,రాపోలు నవీన్,తక్కెళ్ళ నాగార్జున,తాళ్ల నరేందర్ రెడ్డి, బాల వెంకటేశ్వర్లు,వంశీ,మణిబాబు,లోకేష్,ఊరిముళ్ళ రామ్మూర్తి, పల్లెపంగ నాగరాజు,జగతయ్య,బైరెడ్డి శ్రీనివాస రెడ్డి,ఇంజమూరి రాములు, జూలూరి అశోక్,రాము తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ ను సన్మానించిన మాజీ చైర్మన్

మోత్కూర్, మేజర్ న్యూస్:



మోత్కూరు మున్సిపల్ నూతన చైర్మన్ గా ఎన్నికైన గడ్డం స్వప్న, సోమ నర్సయ్య దంపతులను గురువారం మాజి చైర్మన్ గుర్రం కవిత, డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి దంపతులు తమ ఇంటికి వచ్చిన వారిని సాదరంగా ఆహ్వానించి, సన్మానించారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. మోత్కూరు పురపాలక అభివృద్ధి కోసం తమ సహకారం ఎప్పటికీ ఉంటుందని ఈ సందర్భంగా కవిత లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌కు శుభాకాంక్షలు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** శాసనసభ్యులు బాలునాయక్ ఆశీస్సుల తో నేడు దేవరకొండ మున్సిపాలిటీకి చైర్మన్ గా ఎన్నికైన పున్న. శైలజ-వెంకటేశ్వర్లు కి ప్రమాణ స్వీకారం అనంతరం పుష్ప గుచ్ఛాము అందించి కర్మన్ ఘాట్ ధ్యానంజనేయ స్వామి గుడి మాజీ చైర్మన్ నల్ల. రఘుమారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎరుకల. వెంకటయ్య గౌడ్ , నల్ల .సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా శివాజీ జయంతి



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396 జయంతిని ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి ఆరెగూడెం గ్రామసర్పంచ్ నాగంపల్లి శ్యామ్, ఆరెగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, పెద్దకాపర్తి గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు నీలకంఠశీ లింగస్వామి ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు, దశరథ, శ్రీను ,వంటెపాక నక్షత్ ,మహేష్ ,సతీష్ ,మోహన్, సైదులు ,సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పశువైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మాడ్గులపల్లి, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలనిమాడ్గులపల్లి గ్రామపంచాయితీ సర్పంచ్ ఆరూరి నరేష్, ఉపసర్పంచ్,మల్లేపల్లి.వెంకన్న, లు అన్నారు. గురువారం మాడ్గులపల్లి మండలకేంద్రం లోనిపశువైద్యశాలలో నిర్వహించిన ఉచిత పశువైద్యశిబిరాన్ని సర్పంచ్ ఆరూరి నరేష్, ఉపసర్పంచ్ మల్లేపల్లి వెంకన్న, తో కలిసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 72 పశువులకు పలు రకాలగర్భకోశవ్యాధులను గుర్తించి సంబంధించిన వైద్యాన్ని అందించి, 40 దూడలకు నట్టలనివారణ మందులు త్రాగించారు, రైతులకిపశుపోషణ, యాజ మాన్య పద్ధతులపైఅవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డా. రుద్రాక్షి వినయ్ కుమార్ , కన్నెకల్ పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, గోపాల మిత్ర శోభన్ రెడ్డి, రవి,జీవిఓ శ్రీలతతో పాటు జయమ్మ,వినోద్, రైతులు కట్టా బచ్చిరెడ్డి, అలుగుబెల్లి మాధవరెడ్డి ,జాల నాగరాజు, కట్టా ముత్తారెడ్డి, భారీ ప్రభాకర్, ఉరిబిండి రాములు,



ఉరివింది నాగరాజు, ఎరుకల భరత్,తదితరులుపాల్గొన్నారు. అనంతరం వెటర్నరీ ఫార్మా ప్రతినిధులు జీనేక్స్ ఫార్మా, అలెంబిక్ ఫార్మా, మ్యాన్ క్రైండ్ ఫార్మా ప్రతినిధులు పాల్గొని ఉచితంగా మందులు అందించడం జరిగింది.

# విద్యార్థుల ఎదుగుదలకు క్రమశిక్షణే ఆయుధం

## జిల్లా విద్యాశాఖాధికారి కె. సత్యనారాయణ

**ఆలేరు, మేజర్ న్యూస్:** విద్యార్థుల జీవితంలో క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని,దానిని ఆయుధంగా మలచుకున్నప్పుడే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి కె. సత్యనారాయణ పేర్కొన్నారు. శ్రీ రామకృష్ణ విద్యాలయం 42వ వార్షికోత్సవం మరియు రామకృష్ణ పరమహంస 190వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తెచ్చేలా, దేశాభివృద్ధికి తోడ్పడేలా తమ జీవితాలను మలచుకోవాలని సూచించారు. క్రమశిక్షణ,కృషి,పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలపై మరింత శ్రద్ధ పెట్టాలని కోరారు.అధిక గారాబం పిల్లల భవిష్యత్తుకు హానికరమని,ధనార్జనలో నిమగ్నమై పిల్లలను నిర్లక్ష్యం చేయడం వలన వారు పక్కదారులు పట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు.పాఠశాల కరస్పాండెంట్ బండిరాజుల శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్శ్రీమతి బీజన బాలమణి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజయం




సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్,ఆచార్యులు జూకంటి సిద్ధులు,నారగోని భీమేశ్,బొడ్డు రమేశ్,గుగ్గిళ్ళ జయమ్మ,మాడిశెట్టి వాణిశ్రీ,కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ,అంబాల ప్రసన్నలక్ష్మి,అప్పాల స్వరూప,మైలబోయిన పావని,ఆత్మకూరి దీపిక,యెనగందుల కవిత,వంగపల్లి శ్వేత,పిడిశెట్టి భవాని,వేముల భవాని,ఎం.మౌనిక,కొండ స్వాతి,సిరికొండ పద్మలత, యెలగందుల మమతతో పాటు విద్యార్థులు,వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే ఇంటింటా సౌభాగ్యం



**మిర్యాలగూడ(వేములపల్లి),మేజర్ న్యూస్:** ఇందిరమ్మ రాజ్యంలోనే తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటా సౌభాగ్యం కనిపిస్తుందని మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ఆర్ అన్నారు. గురువారం వేములపల్లి మండలం సల్కునూర్ గ్రామంలోని పగిళ్ళ నాగమ్మ-దుర్గయ్య,మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడు గ్రామానికి చెందిన చెవగోని వెంకన్న లు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవడంతో లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర ఏళ్లలో మిర్యాలగూడనియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేదల సొంతింటి కలనునెరవేర్చామన్నారు. అతి త్వరలోనే మిర్యాలగూడ పట్టణంలో 2500 ఇళ్లకు శ్రీకారంచుట్టబోతున్నామన్నారు. గత ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ల కోసం రాష్టాన్ని అప్పులకుప్పగాచేసిందన్నారు.ప్రజా ప్రభుత్వంలో పేద కుటుం బాలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళుతో పాటు అనేక సంక్షేమాలను అందించి అందరి ఆశీస్సులతో స్థానిక సంస్థలఎన్నికలలో ప్రజలు ప్రజాప్రభుత్వానికి నిరా జనాలు పలికిఅధికస్థానాలలోగెలిపించి ఆశీర్వధించారన్నారు.ఈ కార్యక్రమంలో సల్కునూరు, తకెళ్ళపాడు, సర్పంచులు సతీష్,చిటికల సుజా త, తోపాటు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనయేత్రి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్ :** జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. మునీర్ అహమ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో పేదకుటుంబాలను ఆదుకునేం దుకు నిర్వహిస్తున్న సామజిక సేవాకార్యక్రమాలు అభినందనీయమని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్చిలుకూరి సుధా-బాలకృష్ణ పేర్కొన్నారు. మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలుచేపట్టిన చిలుకూరి.సుధా-బాలకృష్ణను గురువారం జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు ఫౌండేషన్ కార్యాలయానికి ఆహ్వానించారు.జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయానికి వచ్చిన మున్సిపాల్ ఛైర్ పర్సన్,చిలుకూరి.సుధా-బాలకృష్ణ దంపతులను డా. మునీర్ అహమ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ జనయేత్రీ ఫౌండేషన్ ప్రారంభించిన 5 ఏళ్ళనుంచి ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ప్రారంభమైనసామాజిక సేవా కార్యక్రమాలు ఏడాది కాలంలోనే తెలంగాణ రాష్ట్రం తో పాటు ఆంధ్రప్రదేశ్, సహా ఇతర రాష్టాలకు విస్తరించడం, కరోనా కష్టకాలంలో ప్రజలు బయటికి రావడానికే భయ పడుతున్న సమయంలో జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు దైర్యంగా ముంద డుగు వేసి ప్రతి గడపకు వెళ్లి మాస్కులు , సనిటై జర్లు , పండ్ల పానీయలు పంపిణీ చేయటం,మున్సిపల్ కార్మికులకు శానిటై జర్లు మాస్కులు అందిం చడం అభినందనీయమన్నారు. పారిశుద్ధ కార్మికు లతో కలిసి జనయేత్రి వాలంటీర్లు స్మశాన వాటికలను శుభ్రపర్చడం, వృద్ధాశ్రమాలు, అనాధాశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలతో పాటు పండ్ల పానీయలు పంపిణీ చేసి వేసవికాలంలో బాటసారులకు యాచకులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసి,వికలాంగులకు వృద్ధులకు ఉచితంగా మందుల పంపిణీ చేయడం ఉచితవైద్యశిబిరాలను ఏర్పాటు చేసి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించినతీరుమహాద్భుతమనిఆమెపేర్కొన్నారు.నిరుపేద కుటుం బాలకు నిత్యవసర సరుకులు, కూరగాయలు అందిసూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పెన్సిల్లు నోట్ పుస్తకాలు



పంపిణీ చేసి మతిస్థిమితం లేని వ్యక్తులను గుర్తించి అనాధ ఆశ్రమాలలో చేర్పించిఅవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేసి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు రక్తం ఎక్కడ అవసరమని తెలిసిన తక్షణమే స్పందించి జనయేత్రీ ఆధ్వర్యంలో రక్త దాతలను ఏర్పాటు చేయడం, వివాహాది శుభకార్యాలలో మిగిలిపోయినటువంటి ఆహారాలను సేకరించి నిరుపేద కుటుంబాలకు అభా గ్యులకు అందిస్తూ, రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాలను అందిచడమే కాకుండా, దసరా సందర్బంలో శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో మంచినీరు మజ్జిగ పంపిణీ చేస్తూ నిరుపేద క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ సంద ర్భంగా సరుకుల పంపిణి చేయడం ఎంతో శుభపరిమణన్నారు .కార్తీకమాస సమయంలో స్వామి మాలలు ధరించిన భక్తులకు బిక్ష ఏర్పాట చేసిచలికాలంలో రోడ్లపైని వసించేనిరాశ్రయులకు వృద్ధులకు దుప్పట పంపిణి చేయడం లాంటి సామా జిక సేవా కార్యక్రమాలు జనయేత్రి ఫౌండేషన్ తోనే సాధ్యమవు తాయ న్నారు. నిర్భాగ్యులకు నిరాశ్రయులకు ఆపదలో ఉన్న అవసరమైన సేవ లను అందించేందుకు జనయేత్రి ఫౌండేషన్ మరింత ఉత్సాహంతో ముం దుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు.

## నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆదివరాహా లక్ష్మీనరసింహ వేణు గోపాలస్వామి దేవాలయం నందు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ (హైదరాబాద్) వారు నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆలయ ఈవో లక్ష్మణరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసక్తి కలిగిన వారు 20 రోజుల్లోపు సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్గొండ వారికి 20 రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9849474038 నెంబర్ను సంప్రదించాలన్నారు.



# వ్యవసాయ యంత్రసామాగ్రి పంపిణీ

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:**జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి జావేద్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ లో యాంత్రికరణ పథకంలో భాగంగా లబ్ధిదారులకు కల్టివేటర్లు మరియు కేజీ వీల్స్ ని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నేరేడుచర్ల మండల మున్సిపాలిటీ చైర్మన్ కొనతం చిన వెంకటరెడ్డి మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి పాల్గొన్నారు జిల్లా వ్యవసాయ అధికారి నేరేడుచర్ల మండలంలో ఫార్మర్ రిజిస్ట్రీ క్యాంపైన్లో పాల్గొనడం జరిగినది మరియు పట్టా పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతు కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటేనే కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న పథకాలకు మరియు భవిష్యత్తులో ప్రవేశపట్టబోయే కొత్త పథకాలకు లబ్ధి పొందుతారు అని రైతులను ఉద్దేశించి తెలిపారుజిల్లా వ్యవసాయ అధికారి మండలంలో గల మన గ్రోమోర్ సెంటర్ ని తనిఖీ చేయడం జరిగినది,ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు అందరు కూడా కేవలం వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి సూచనల



ప్రకారం మాత్రమే యూరియా ఎరువులని వాడాలని, అధిక మోతాదులో యూరియాని వినియోగించినట్లయితే పలు తెగుళ్లు మరియు చీడలు పైర్లకు అధికంగా ఆశించే అవకాశం ఉందని తెలిపారు, భూమి సమతుల్యత, సారం పూర్తిగా దెబ్బ తినడం జరుగుతుంది. అదేవిధంగా ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. రైతులు అవసరం ఉన్నంతవరకు మాత్రమే యూరియాని బుక్ చేసుకుని వాడుకున్నట్లయితే అందరికి కూడా యూరియా అందే అవకాశం ఉందని తెలిపారు.

## పౌష్టికాహారం అందించడంలో కమిటీ సభ్యులు సమర్థవంతంగా పని చేయాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో కమిటీ సభ్యులు సమర్థవంతంగా పని చేయాలని మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న అన్నారు. గురువారం స్థానిక అంగన్ వాడి కేంద్రం 1లోఆరోగ్య లక్ష్మి నూతన కమిటీ,సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా 1వ వార్డు కౌన్సిలర్, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్నను కమిటీ అధ్యక్షుడిగా నియమించారు. ముఖ్య అతిథిగా సిడిపిఓ యామిని హాజరై ఆరోగ్య లక్ష్మి పథకం ప్రాముఖ్యతను వివరించారు.ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం,ఆరోగ్య సేవలు అందేలా కమిటీ పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ బీసు శ్రీకాంత్, 11వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న, సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడి టీచర్ సునిత, తల్లులు, పిల్లలు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు: ఎమ్మెల్యే సామేల్

**మోత్కూర్, మేజర్ న్యూస్:** అర్హులైన పేద, మధ్యతరగతి వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో లబ్ధిదారు గనగాని సువర్ణ సాయిలు నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలోపాల్గొని మాట్లాడారు. నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. మళ్లీ ఏప్రిల్ నెలలో కూడా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. పేదల ఇంటి కళను సాకారం చేయడమే లక్ష్యం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హ యాంలో ప్రజా పాలన కొనసాగుతుందని, అన్ని వర్గాల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, జిల్లా నాయకులు కంచర్ల యాదగిరి రెడ్డి, డాక్టర్ జి లక్ష్మీనర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, సర్పంచ్ గుండు యాదగిరి, మున్సిపల్ చైర్మన్ గద్దం స్వప్న, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, పి వెంకటేశ్వర్లు, ఆర్ బాలరాజు, సురేష్, శ్రీను, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.



# 19వ వార్డు అభివృద్ధిపై కౌన్సిలర్ కృష్ణ వల్లపుదాసు ప్రత్యేక దృష్టి

**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** హుజూర్ నగర్ మున్సిపాలిటీ 19వ వార్డు కౌన్సిలర్ కృష్ణ వల్లపుదాసు గురువారం తన వార్డులో ముమ్మరంగా పర్యటిం చారు. ప్రజల ప్రాథమిక అవసరాలైన తాగునీరు, వీధి దీపాలపై ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించారు.బోరు పంపుల మరమ్మత్తులు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని వార్డులోని పలు ప్రాంతాల్లో ఉన్న బోరు పంపులను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. పని చేయని మరియు పాడైపోయిన బోరుపంపులను గుర్తించి,కొన్నింటిని తక్షణమే మరమ్మత్తు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. మిగిలిన వాటిని కూడా వీలైనంత త్వరగా బాగు చేయిస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు.పవిత్ర రంజాన్ మాసం ప్రారంబమైన నేపథ్యంలో, శ్రీనగర్ కాలనీలోని మసీదును కృష్ణ వల్లపుదాసు సందర్శించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో సమావేశమై, మసీదులో కల్పిస్తున్న వసతులు, వారికి కావలసిన ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.వార్డు పర్యటనలో భాగంగా పలు చోట్ల వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు కౌన్సిలర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన, ఇప్పటికే కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించామని, మిగిలిన అన్ని సమస్యలను వ్యక్తిగత పర్యవేక్షణలో త్వరలోనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.వార్డు అభివృద్ధికి మరియు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని కృష్ణ వల్లపుదాసు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయ కులు సయ్యద్ రఫీ సైదా మేస్త్రి బాబా , ఆలీ , షఫీ , వల్లపు దాసు వెంకటేశ్వర్లు ఎల్లావుల ఉమా మున్సిపల్ సిబ్బంది సురేందర్ పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌కు సన్మానం



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** స్థానిక మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్, వైట్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు ను మండల పరిధిలోని బూరుగడ్డకు చెందిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ యరగాని నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయంలో శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గూడెపు నాగలింగం, మాడ్గుల చంద్రశేఖర్, ఆవుల నరేందర్, గూడెపు నవీన్, యరగాని సతీష్, చీమట కొండలు, తిపిరిశెట్టి హరీష్ కుమార్, గండు వెంకట్, యరగాని వీరాస్వామి, ఉపేందర్, సైదులు, నాగ సైదులు, రమేష్, ఉపేందర్, గురవయ్య, పిచ్చయ్య, నరసింహ గౌడ్ పాల్గొన్నారు.

# కొమ్ము జానమ్మ మృతి బాధాకరం
## -మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**మునగాల, మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని నారాయణ గూడెం గ్రామానికి చెందిన కొమ్ముజానమ్మ మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే బొల్లమల్ల యాదవ్ అన్నారు, గురువారం నారాయణ గూడెం లో ఏర్పాటుచేసిన దశదిన కర్మలకు పాల్గొని, వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఇదే గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు సోమిరెడ్డి వీరారెడ్డి అనారోగ్యంతో పొందుతున్న వార్త తెలుసుకొని సోమిరెడ్డి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో తొగర్ రమేష్, నాగిరెడ్డి, అది కూడా లింగయ్య, పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్‌కు లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా ఎన్నికైన ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు దంపతులను ది కోదాడ లారీ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం వారి నివాసంలో ఘనంగా సన్మానించారు. గు పట్టణంలోని వారి నివాసంలో అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తమ అసోసియేషన్ నాయకులు ఐదుగురు కౌన్సిలర్లుగా ఎన్నిక కావడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. కొత్తగా ఎన్నికైన పాలకవర్గం కోదాడ పట్టణ ప్రజల ఆకాంక్షాలు నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, సెక్రటరీ యలమందల నరసయ్య, వైస్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, కోశాధికారి జానీ బాబా, జాయింట్ సెక్రటరీ కోటేశ్వరరావు, సామా వెంకట్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, రామారావు, రామినేని శ్రీనివాస్, పెద్ది అంజయ్య, దొంగరి శ్రీను, గౌస్,తోట శ్రీను, గుండపునేని నాగేశ్వరరావు, విలాసకవీ నరసరాజు, ఆవుల బాబు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**పాలకీడు, మేజర్ న్యూస్:** శివాజీ మహారాజ్ యువజన సంఘం నేతృత్వంలో జరిగిన శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ యువజన నాయకులు మాట్లాడుతూ, హిందూ ధర్మ రక్షణ కోసం, స్వరాజ్య స్థాపన కోసం శివాజీ మహారాజ్ చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. నేటి యువత శివాజీ మహారాజ్ ఆశయాలను అలవర్చుకుని దేశభక్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాలకీడు సర్పంచ్ సుజాత, ఉప సర్పంచ్ లక్ష్మి సత్యం, యువజన నాయకులు, శ్రీను,హనుమంతరావు, సత్యం, సురేష్,రాజేష్, వీరయ్య, అన్వేష్, నవీన్, చంటి, సందీప్, సతీష్, వీర బాబు, కమల్, వేణు, బీజేపీ మండల అధ్యక్షులు, నారి నాయక్ పాల్గొన్నారు.

# శ్రీ శక్తి భవన నిర్మాణ శంకుస్థాపన



**మునగాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోనిగణపవరం గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న శ్రీశక్తి మహిళా సమైక్య భవనానికి గ్రామ సర్పంచ్ అమర బోయిన మట్టయ్య గురువారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.కార్య క్రమంలో స్థలదాత పోతుగంటి సోమేశ్వ రావు, ఉప సర్పంచ్ మైబు, మాజీ సొ సైటీ చైర్మన్ చంద్రయ్య , వసంత, పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ చైర్మన్ సన్మానించిన బీసీ సంఘం



**వలిగొండ, మేజర్ న్యూస్:** భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా మొదటిసారి వలిగొండ మండలానికి విచ్చేసిన సందర్భంగా మండల బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోళ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దయ్యాల శ్రీశైలం, తెలంగాణ ఉద్యమకారులు శీలం స్వామి, పబ్బు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో స్వామి వారి పాదాలను తాకిన బానుడి కిరణాలు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం అద్భుత ఆధ్యాత్మిక దృశ్యం ఆవిష్కృతమైంది గురువారం ఉదయం 7 గంటల సమయంలో సూర్య భగవానుడి కిరణాలు నేరుగా గర్భాలయంలోకి ప్రవేశించి స్వామివారి పాద పద్మాలను స్పర్శించాయి గతంలో భీష్మ ఏకాదశి నాడు జరిగిన ఈ అపురూప ఘట్టం గురువారం మళ్లీ పునరావృతమైంది ఇది ఆలయ నిర్మాణ కౌశలానికి ఆధ్యాత్మిక రహస్యానికి నిదర్శనమని భక్తులు కొనియాడారు సూర్యకిరణాల వెలుగులో స్వామివారి దివ్య మంగళ స్వరూపం దేదీప్యమానంగా వెలిగిపోయింది ఈ అరుదైన దృశ్యాన్ని వీక్షించిన భక్తులు భక్తి పరవంశంలో మునిగిపోయారు ఈ సూర్య కిరణార్చన మరో రెండు రోజులపాటు జరుగుతుందని అర్చకులు తెలిపారు ఈ మాత్కర దృశ్యాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించారు

